Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 30] AMARAVATI, FRIDAY, 22nd SEPTEMBER, 2023.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 22nd September, 2023.

## L. A. Bill No. 30 of 2023

**A BILL TO PROVIDE FOR, AS A GOOD GOVERNANCE, EFFICIENT, TRANSPARENT AND TARGETED DELIVERY OF SUBSIDIES, BENEFITS AND SERVICES, THE EXPENDITURE FOR WHICH IS INCURRED ENTIRELY FROM THE CONSOLIDATED FUND OF STATE TO INDIVIDUALS RESIDING IN THE STATE OF ANDHRA PRADESH USING AADHAAR NUMBER AS SOLE PROOF OF ESTABLISHING IDENTITY OF AN INDIVIDUAL AND FOR MATTERS CONNECTED THEREWITH OR INCIDENTAL THERETO.**

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the Seventy - fourth Year of Republic of India as follows,-

1. (1) This Act may be called the Andhra Pradesh Aadhaar (Targeted Delivery of Financial and Other Subsidies, Benefits and Services) Act, 2023. *Short title, extent and commencement.*

(2) It extends to the whole of the State of Andhra Pradesh.

(3) It shall be deemed to have come into force on and from the 14th, July, 2023.

Definitions. 2. (1) In this Act, unless the context otherwise requires, -

(a) "agency of Government" means any authority or body established or constituted by any Central or State law in the State of Andhra Pradesh including the local bodies and any other body owned and controlled by the Government and includes the bodies whose composition and administration are predominantly controlled by the Government;

(b) "benefit" means any advantage, gift, reward, relief or payment, in cash or kind, provided to an individual or group of individuals and includes such other benefits, as may be notified by the Government, from time to time;

Central Act 18 of 2016.

(c) "Central Act" means the Aadhaar (Targeted Delivery of Financial and Other Subsidies, Benefits and Services) Act, 2016;

(d) "Consolidated Fund" means the Consolidated Fund of the State of Andhra Pradesh;

(e) "Government" means the Government of the State of Andhra Pradesh;

(f) "prescribed" means prescribed by the rules made under this Act;

(g) "service" means any provision, facility, utility or any other assistance provided in any form to an individual or group of individuals and includes such other services, as may be notified by Government, from time to time;

(h) "subsidy" means any form of aid, support, grant, subvention or appropriation, in cash or kind, to an individual or group of individuals and includes such other subsidies, as may be notified by the Government, from time to time.

(2) Words and expressions used in this Act but not defined and defined in the Central Act shall have the same meanings as respectively assigned to them under the Central Act.

3. The Government or the an agency of the Government may, for the purpose of establishing identity of an individual as a condition for receipt of a subsidy, benefit or service for which the expenditure is incurred by way of withdrawal from or the receipt therefrom forms part of the Consolidated Fund or any fund set up by an agency of Government, require that such individual undergo authentication or furnish proof of possession of Aadhaar number or in the case of an individual to whom no Aadhaar number has been assigned, such individual shall make an application for enrollment: Proof of Aadhaar number necessary for receipt of certain subsidies, benefits and services, etc.,

Provided that until Aadhaar number is assigned to an individual, the individual may be offered alternate and viable means of identification for delivery of the subsidy, benefit or service.

4. The Government shall, within a period of three months from the date of commencement of this Act and thereafter, from time to time, notify the list of schemes, subsidies, benefit or services for which Aadhaar number shall be an authenticated proof of identification of an individual. Notifying the Schemes.

5. No suit, prosecution or other legal proceeding shall lie against the Government or any officer or other employees of the Government for anything which is in good faith done or intended to be done under this Act or rules made thereunder. Protection of action taken in good faith.

6. (1) the Government may, by notification in the Official Gazette, make rules to carry out the purposes of this Act. Power to make rules.

(2) Every rule made under this Act shall immediately after it is made, be laid before the State Legislature if it is in session, and if it is not in session, in the session immediately following for a total period of fourteen days which may be comprised in one session or in two successive sessions, and if, before the expiration of the session in which it is so laid or the session immediately following, the Legislature agree in making any modifications in the rule or in the annulment of the rule, the rule shall, with effect from the date of notification of such modification of annulment in the Andhra Pradesh Gazette is notified have effect only in such modified form or shall

stand annulled, as the case may be so, however, that any such modification or annulment shall be without prejudice to the validity of anything previously done under that rule.

Power to remove difficulties.

7. (1) If any difficulty arises in giving effect to the provisions of this Act, the Government may, by order published in the Official Gazette, make such provisions not inconsistent with the provisions of this Act, as may appear to be necessary for removing the difficulty:

Provided that, no such order shall be made after the expiry of the period of two years from the date of commencement of this Act.

(2) Every order made under sub-section (1) shall be laid, as soon as may, after it is made, before the State Legislature.

Repeal of Ordinance No.6 of 2023.

8. (1) The Andhra Pradesh Aadhaar (Targeted Delivery of Financial and Other Subsidies, Benefits and Services) Ordinance, 2023 is hereby repealed.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Government of Andhra Pradesh is at the forefront in implementing various targeted schemes for the socioeconomic development of various sections of the society in the State. While meeting the noble objectives of the Government, it is proposed to use Aadhar number as the unique identification of beneficiaries under the various Government Schemes and Programmes to individuals, with the objective of enhancing efficiency, transparency and accountability.

The Government of Andhra Pradesh proposes to use the Aadhaar number for the identification of the beneficiaries for various Government schemes in alignment with the Aadhaar (Targeted Delivery of Financial and Other Subsidies, Benefits and Services) Act, 2016 and its subsequent amendments.

Accordingly, Government have decided to enact a new Legislation for "Aadhaar (Targeted Delivery of Financial and other Subsidies, Benefits and Services) in the State".

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Aadhaar (Targeted Delivery of Financial and other Subsidies, Benefits and Services) Ordinance, 2023 (A.P. Ordinance No.6 of 2023) was promulgated by the Governor on the 3rd July,2023.

The Bills seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**GUDIVADA AMARNATH**
Minister for Industries & Commerce, Information Technology, Electronics and Communications, and Infrastructure & Investments

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 4, 6 and 7 of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act,

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature,

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**GUDIVADA AMARNATH**
Minister for Industries & Commerce, Information Technology, Electronics and Communications, and Infrastructure & Investments

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Aadhaar (Targeted Delivery of Financial and Other Subsidies, Benefits and Services) Bill, 2023, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India

**GUDIVADA AMARNATH**
Minister for Industries & Commerce, Information Technology, Electronics and Communications, and Infrastructure & Investments

**Dr. P.P.K. RAMACHARYULU,**
Secretary General to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2023, సెప్టెంబరు నెల, 22వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2023లోని 30 వ శాసనసభ బిల్లు

**ఒక వైయక్తిక వ్యక్తి గుర్తింపును నిరూపించుటకు ఏకైక రుజువుగా ఆధార్ సంఖ్యను ఉపయోగించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో నివసించుచున్న వైయక్తిక వ్యక్తులకు సమర్థవంతమైన, పారదర్శకమైన సుపరిపాలన మరియు లక్షిత సబ్సిడీలు, ప్రయోజనములు మరియు సేవలను అందించుటకు, దానికైన ఖర్చును పూర్తిగా రాష్ట్ర సంచిత నిధి నుండి భరించుట కొరకు మరియు అందుకు సంబంధించిన లేదా అందుకు అనుషంగికమైన విషయముల కొరకు నిబంధించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ఆధార్ (లక్షిత ఆర్థికపరమైన మరియు ఇతర సబ్సిడీలు, ప్రయోజనములు మరియు సేవలను అందించుట) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును. — సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికి వర్తించును.

(3) ఇది 14 జూలై, 2023వ తేదీ మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. (1) ఈ చట్టములో సందర్భము ఇతర విధముగా కోరిననే తప్ప,- — నిర్వచనములు.

(ఎ) "ప్రభుత్వ ఏజెన్సీ" అనగా, ప్రభుత్వ స్వామిత్వము మరియు నియంత్రణ కలిగి ఉండిన స్థానిక సంస్థలు మరియు ఏదేని ఇతర సంస్థతో సహా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఏదేని కేంద్ర లేదా రాష్ట్ర శాసనముచే స్థాపించబడిన లేదా ఏర్పాటు చేయబడిన ఏదేని ప్రాధికార సంస్థ లేదా సంస్థ అని అర్థము మరియు వాటి స్థాపన మరియు పాలన ప్రధానముగా ప్రభుత్వముచే నియంత్రించబడిన సంస్థలు చేరియుండును;

(బి) "ప్రయోజనము" అనగా వైయక్తిక వ్యక్తి లేదా వైయక్తిక వ్యక్తుల గ్రూపుకు సమకూర్చిన ఏదేని సానుకూలం, బహుమతి, పారితోషికం, సహాయం లేదా నగదు లేదా వస్తు రూపంలో చెల్లింపు అని అర్థము మరియు ఇందులో ప్రభుత్వము ఆయా సమయములలో అధిసూచించునట్టి ఇతర ప్రయోజనములు చేరియుండును;

(సి) "కేంద్ర చట్టము" అనగా ఆధార్ (లక్షిత ఆర్థికపరమైన మరియు ఇతర సబ్సిడీలు, ప్రయోజనములు మరియు సేవలను అందించుట) చట్టము, 2016 అని అర్థము; — 2016లోని 18వ కేంద్ర చట్టము.

(డి) "సంచిత నిధి" అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంచిత నిధి అని అర్థము;

(ఇ) "ప్రభుత్వము" అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము అని అర్థము;

(ఎఫ్) "విహితపరచబడిన" అనగా ఈ చట్టము క్రింద చేసిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(జి) "సేవ" అనగా ఒక వైయక్తిక వ్యక్తికి లేదా వైయక్తిక వ్యక్తుల గ్రూపుకు ఏదేని ప్రరూపములో సమకూర్చిన ఏర్పాటు, సదుపాయం, ప్రయోజకత లేదా ఏదేని ఇతర సహాయం అని అర్థము మరియు ఆయా సమయములలో ప్రభుత్వముచే అధిసూచించబడునట్టి ఇతర సేవలు చేరియుండును;

(హెచ్) "సబ్సిడీ" అనగా ఒక వైయక్తిక వ్యక్తికి లేదా వైయక్తిక వ్యక్తుల గ్రూపుకు ఏదేని ప్రరూపములో నగదుగా లేదా వస్తు రూపంలో సహాయము, మద్దతు, గ్రాంటు, ఆర్థిక సహాయం లేదా ప్రత్యేక వినియోగం అని అర్థము మరియు ఆయా సమయములలో ప్రభుత్వముచే అధిసూచించబడునట్టి ఇతర సబ్సిడీలు చేరియుండును.

(2) ఈ చట్టములో ఉపయోగించబడినవై, నిర్వచింపబడని మరియు కేంద్ర చట్టములో నిర్వచించబడిన పదములు మరియు పదబంధములు, కేంద్ర చట్టములో వాటికి వరుసగా ఒసగబడిన అవే అర్థములను కలిగియుండవలెను.

కొన్ని సబ్సిడీలు, ప్రయోజనములు మరియు సేవలు మొదలగు వాటిని అందుకొనుటకు అవసరమైన ఆధార్ సంఖ్య రుజువు.

3. ప్రభుత్వము లేదా ఒక ప్రభుత్వ ఏజెన్సీ, సబ్సిడీ, ప్రయోజనము లేదా సేవను పొందుట కొరకు ఒక షరతుగా ఒక వైయక్తిక వ్యక్తి గుర్తింపును నిరూపించు నిమిత్తము సంచిత నిధి లేదా ప్రభుత్వ ఏజెన్సీ ఏర్పాటు చేసిన ఏదేని నిధిలో భాగమైన ఉపసంహరణ ద్వారా లేదా రాబడి నుండి చేసిన ఖర్చుకు సంబంధించి అట్టి వైయక్తిక వ్యక్తి అధిప్రమాణీకరించమని కోరవచ్చును లేదా ఆధార్ సంఖ్యను కలిగియున్న రుజువును దాఖలు చేయమని కోరవచ్చును లేదా ఎట్టి ఆధార్ సంఖ్య ఈయబడని వైయక్తిక వ్యక్తి విషయంలో నమోదు కొరకు అట్టి వైయక్తిక వ్యక్తి దరఖాస్తు చేసుకొనవలెను:

అయితే, వైయక్తిక వ్యక్తికి ఆధార్ సంఖ్యను ఒసగబడు వరకు, సబ్సిడీ, ప్రయోజనము లేదా సేవను అందించుట కొరకు ప్రత్యామ్నాయ మరియు ఆచరణీయమైన సాధనాలను అట్టి వైయక్తిక వ్యక్తికి ఈయవచ్చును.

పథకములను అధిసూచించుట.

4. ప్రభుత్వము, ఈ చట్టపు ప్రారంభపు తేదీ నుండి మూడు మాసముల కాలావధిలోగా మరియు అటు పిమ్మట ఆయా సమయములలో ఒక వైయక్తిక వ్యక్తి యొక్క అధిప్రమాణీకరించబడిన గుర్తింపు రుజువుగా ఆధార్ సంఖ్య ఉండవలసినట్టి పథకములు, సబ్సిడీలు, ప్రయోజనములు లేదా సేవల జాబితాను అధిసూచించవలెను.

సద్భావముతో తీసుకున్న చర్యలకు రక్షణ.

5. ఈ చట్టము లేదా దాని క్రింద చేయబడిన నియమముల క్రింద సద్భావముతో చేసిన లేదా చేయుటకు ఉద్దేశించిన దేని కొరకు గాని ప్రభుత్వము, లేదా ప్రభుత్వమునకు చెందిన ఎవరేని అధికారి లేదా ఇతర ఉద్యోగులపై ఎట్టి దావా, ప్రాసిక్యూషను లేదా ఇతర శాసనిక చర్యలు ఉండవు.

6. (1) ప్రభుత్వము ఈ చట్టపు ప్రయోజనాలన్నింటిని నెరవేర్చుటకై ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా నియమములను చేయవచ్చును. నియమములను చేయుటకు అధికారము.

(2) ఈ అధ్యాదేశము క్రింద చేసిన ప్రతి నియమమును, దానిని చేసిన వెంటనే అప్పుడు రాష్ట్ర శాసనమండలి సమావేశమునందున్నచో ఆ సమావేశములోను అది సమావేశములో లేనిచో తదనంతర సమావేశములోను దాని సమక్షమున మొత్తము పదునాలుగు దినముల కాలావధి పాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే సమావేశములోగాని లేదా రెండు అనుక్రమ సమావేశములలోగాని చేరియుండవచ్చును. అట్లు దానిని ఉంచిన సమావేశములోగాని తదనంతర సమావేశములోగాని లేదా పైన పేర్కొనిన అనుక్రమ సమావేశములు ముగియుటకు పూర్వము శాసనమండలి ఆ నియమములో ఏవేని మార్పులు చేయుటకు లేక నియమమును రద్దు చేయుటకు అంగీకరించినచో ఆ మార్పు లేక రద్దు ఆంధ్రప్రదేశ్ గెజెటులో ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపములో మాత్రమే అమలు కలిగియుండును లేక సందర్భానుసారముగా రద్దు అగును. అయినప్పటికినీ ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని ఆ నియమము క్రింద అంతకు పూర్వము చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

7. (1) ఈ అధ్యాదేశములోని నిబంధనలను అమలుచేయుటలో ఏదేని చిక్కు ఏర్పడినచో ప్రభుత్వము, అట్టి చిక్కుని తొలగించుటకు అవసరమని తమకు తోచినట్టి, ఈ అధ్యాదేశములోని నిబంధనలకు అసంగతముకాని అట్టి నిబంధనలను అధికారిక గెజెటులో ప్రచురించిన ఉత్తరువు ద్వారా చేయవచ్చును; చిక్కును తొలగించుటకు అధికారము.

అయితే, అట్టి ఉత్తరువు ఏదియు, ఈ అధ్యాదేశము ప్రారంభమైన తేదీ నుండి రెండు సంవత్సరములు గడచిన పిమ్మట చేయరాదు.

(2) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద చేసిన ప్రతియొక ఉత్తరువు, దానిని చేసిన తరువాత వీలైనంత త్వరగా రాష్ట్ర శాసనమండలి సమక్షమున దానిని ఉంచవలెను.

8. (1) ఆంధ్రప్రదేశ్ ఆధార్ (లక్షిత ఆర్థికపరమైన మరియు ఇతర సబ్సిడీలు, ప్రయోజనములు మరియు సేవలను అందించుట) అధ్యాదేశము, 2023 ఇందుమూలముగా రద్దు చేయబడినది. 2023లోని 6వ అధ్యాదేశము రద్దు.

(2) అట్టి రద్దుతో సంబంధం లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద చేసిన ఏదేని లేదా తీసుకున్న ఏదేని చర్య ఈ చట్టం క్రింద చేసిన లేదా తీసుకున్నదిగా భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

రాష్ట్రములోని వివిధ సామాజిక వర్గముల సాంఘికార్థికాభివృద్ధి కొరకు వివిధ లక్షిత పథకాలను అమలుచేయుటలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ముందంజలో ఉన్నందుననూ, ప్రభుత్వ ఉన్నతమైన ఉద్దేశాలను నెరవేర్చు సమయంలో, సమర్థత, పారదర్శకత మరియు జవాబుదారీతనమును పెంచే ఉద్దేశముతో వైయక్తిక వ్యక్తులకు వివిధ ప్రభుత్వ పథకములు మరియు కార్యక్రమముల క్రింద లబ్ధిదారుల విశిష్ట గుర్తింపుగా ఆధార్ సంఖ్యను ఉపయోగించుటకు ప్రతిపాదించుట జరిగినది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ఆధార్ (లక్షిత ఆర్థికపరమైన మరియు ఇతర సబ్సిడీలు, ప్రయోజనములు మరియు సేవలను అందించుట) చట్టము, 2016 మరియు దాని దరిమిలా సవరణలతో వివిధ ప్రభుత్వ పథకములను ఒకే రీతిలోనికి తీసుకువచ్చుటకై లబ్ధిదారులను గుర్తించుట కొరకు ఆధార్ సంఖ్యను ఉపయోగించవలెనని ప్రతిపాదించినది.

తదనుసారంగా, ప్రభుత్వము, రాష్ట్రములో "ఆధార్ (లక్షిత ఆర్థికపరమైన మరియు ఇతర సబ్సిడీలు, ప్రయోజనములు మరియు సేవలను అందించుట)" కొరకు ఒక కొత్త శాసనమును చేయుటకు నిర్ణయించడమైనది.

రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి సమావేశములో లేనందున మరియు పై నిర్ణయాన్ని వెంటనే అమలు చేయవలెనని నిర్ణయించినందున గవర్నరు ఆంధ్రప్రదేశ్ ఆధార్ (లక్షిత ఆర్థికపరమైన మరియు ఇతర సబ్సిడీలు, ప్రయోజనములు మరియు సేవలను అందించుట) అధ్యాదేశము, 2023 (2023లోని 6వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను 3 జూలై, 2023వ తేదీన జారీచేశారు.

పై నిర్ణయమును అమలుపరచుటకు సదరు అధ్యాదేశము స్థానే ఈ బిల్లు ప్రవేశపెట్టుటకు ఉద్దేశించినది.

**గుడివాడ అమర్నాథ్,**
పరిశ్రమలు & వాణిజ్య, మౌలిక సదుపాయాలు మరియు
పెట్టుబడులు, సమాచార సాంకేతిక శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 4, 6 మరియు 7లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నవి.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినది. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అది శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

**గుడివాడ అమర్నాథ్,**
పరిశ్రమలు & వాణిజ్య, మౌలిక
సదుపాయాలు మరియు పెట్టుబడులు,
సమాచార సాంకేతిక శాఖ మంత్రి.

<u>ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.</u>

ఆంధ్రప్రదేశ్ ఆధార్ (లక్షిత ఆర్థికపరమైన మరియు ఇతర సబ్సిడీలు, ప్రయోజనములు మరియు సేవలను అందించుట) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

గుడివాడ అమర్నాథ్,
పరిశ్రమలు & వాణిజ్య, మౌలిక
సదుపాయాలు మరియు పెట్టుబడులు,
సమాచార సాంకేతిక శాఖ మంత్రి.

డా. పి.పి.కె. రామాచార్యులు,
ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర శాసన మండలి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.